# అన్నపూర్ణ

అన్నపూర్ణకు 9 ఏళ్ళప్పుడు పెళ్ళైంది. పెళ్ళైన మూడేళ్ళకి అత్త చచ్చిపోయింది. అప్పుడు మఱది రవికి–3 ఏళ్ళు. ఆడబిడ్డ పద్మ ఏడాది పిల్ల. అన్నపూర్ణ భర్త మోహన్‌కు 17 ఏళ్ళు. మామగారికి రెండో పెళ్ళి చేస్తే–చేసుకునేవయస్సుంది. కాని, అతనికి కోడలు ముందు మళ్ళీ పెళ్ళిచేసుకోవటం ఇష్టంగాక అట్లాగే వుండిపోయాడు. పెళ్ళాం తీర్చే అవసరం మరీ కనిపించినప్పుడు – అట్లా ఓ వీధి వైపు వెళ్ళి వచ్చేవాడు. క్రమంగా అదీ మానుకుని, కొంతకాలం దేశసేవలో పడ్డాడు... ఈ లోగా మోహన్, అన్నపూర్ణ కొంచెం ఎదిగివచ్చారు. ఇంక 'నేనుండీ ఏంచేస్తానూ?' అన్నట్టు, అతనూ ఈ లోకం నించి తప్పుకున్నాడు. రవిని, పద్మను అన్నపూర్ణే అన్నివిధాలా చూచేది. వాళ్ళిద్దరు అన్నపూర్ణనే 'అమ్మా' అని పిలిచేవాళ్ళు ఆ పిలువు గురించి–మరేమిటో ఇంట్లో పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. ఆ పిల్లల తండ్రివున్నప్పుడె – 'వదినా' అని పిలవమని చెప్పినప్పుడు — ఇహ 12 ఏళ్ళ అన్నపూర్ణే ఆ ఇద్దరి పిల్లలకు అమ్మ ఐపోయింది.

మోహన్ సంపాయించింది తెచ్చి భార్య చేతిలో పెట్టి, తన మానాన తనుండేవాడు... సంసారానికి సంబంధించిన మిగతా అన్ని విషయాలను అన్నపూర్ణే చూచుకునేది. పిల్లలిద్దరు మోహన్ను అన్నయ్య అని పిలిచి, అన్నపూర్ణను 'అమ్మా' అని పిలవటం, వినే వాళ్ళకు – అదోలావున్నా ఆ నలుగురికీ–అట్లాగే అలవాటైపోయింది. ఓ రోజు భర్తతో–

"రవికి 10 ఏళ్ళువచ్చాయి. వాడిని ఇంకా స్కూల్లో చేర్పించకపోవటం బాగాలేదు" అంది అన్నపూర్ణ.

"మధ్యాహ్నం ఇంట్లో కాస్సేపు నువ్వు చెబుతావు. రాత్రిళ్ళు రెండుగంటలసేపు నేనూ చదువుచెబుతూనే వున్నానుగా...ఏకంగా 6వ క్లాసులో చేర్పిద్దాం. అట్లా బావుండదు అంటే–నీ ఇష్టం "అన్నాడు మోహన్. ఆ రాత్రంతా అన్నపూర్ణకు–రవి గురించే యోచన. ఏంచేస్తేబాగుంటుంది అని. ఇంకో ఏడు ఇంట్లో చదువుచెప్పి 6 వ క్లాసులో అడ్మిట్ చేస్తే 11 ఏళ్ళకు – 6 వ క్లాసంటే మంచిదేగా" అనుకుంది...ఆ తర్వాత రోజునించే ఇంకొంచెం ఎక్కువసేపు – రవికి చదువుచెప్పేది. రవి పక్కన పద్మ గూడా కూచునేది. ఇద్దరూ కలిసి చక్కగా చదువుకునేవాళ్ళు...ఏ పదార్థమైనా ముందు–పిల్లలకు పెట్టి, తర్వాత భర్తకుపెట్టి ఆ తర్వాత తాను తినేది. తిండి విషయంలోనేకాదు – అన్ని విషయాల్లో అట్లాగేవుండేది అన్నపూర్ణ.

రవిని 6 వ క్లాసులో, పద్మని 3వ క్లాసులో అడ్మిట్ చేసుకున్న రోజు అన్నపూర్ణ సంతోషానికి అవధిలేకుండా పోయింది. పిల్లలిద్దరు బడికి వెళ్ళటం ఆరంభంకాగానే–ఇంట్లో చిన్న చిన్న పనులకి ఇబ్బంది కలగటమేకాక, పిల్లల కోసం–అదనంగా పనులు పెరిగిపోయాయి. మధ్యాహ్నం టిఫిన్‌కి రొట్టెలుచేయటం–వాళ్ళ గుడ్డల్ని తానే ఉతికిఆరేయటం – స్కూల్‌టైం ఐపోతోందంటే వాళ్ళు తిన్న పళ్ళాలని తానే కడగటం...ఉదయంతోనే లేచి – వంట గబగబా చేసి – పిల్లలకు పెట్టి పంపించటం, అలవాటు ఐయ్యేంతవఱకు–ఇబ్బందేపడింది అన్నపూర్ణ.

"ఇదంతా చూచిన రవికి — బాగా అనిపించక ఓ రోజు — అమ్మా నేను ఏకంగా 10వ క్లాసు పరీక్షకికూర్చుంటాను..."అన్నాడు. అన్నపూర్ణ నవ్వి – "ఎందుకూ.నాకు పనికి ఇబ్బంది కలుగుతుందనేనా?" అంది. రవి సమాధానం ఇవ్వలేదు. అన్నపూర్ణే – "చూడు నాన్నా! ఇవి చాలా చిన్న చిన్న పనులు. వీటికి ప్రాముఖ్యత ఇవ్వగూడదు. అమ్మకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే–నువ్వు బాగా చదివి – బాగా పైకి వచ్చావంటే... ఇబ్బంది మాట అలా ఉంచు–నువ్వు పెద్ద ఆఫీసరువి అయ్యావంటే" అన్నపూర్ణ మాటలు పూర్తిగాకముందె రవి–పెద్ద ఉత్సాహంగా... "నీకు మంచి మంచి చీరలు–నగలుకొని తెస్తాను...అన్నిటికన్నా ముందు–నీచేతికింద నలుగురు పని మనుషులను పెడతాను." అన్నాడు. వెంటనే అన్నపూర్ణ రవిని దగ్గరకు తీసుకుని హృదయానికి హత్తుకుంటూ. 'అలానేలే'అంది ఇదంతా చూస్తున్న పద్మ ముఖం ముడుచుకుంది. అది కనిపెట్టిన అన్నపూర్ణ తనలో తానే నవ్వుకుని, దొంగచూపుల్తో పద్మని ఒకటి, రెండుసార్లు చూచింది. పద్మ ముఖం ముడుచుకునే మరీ సీరియస్‌గా ఏదో యోచిస్తోంది... తర్వాత ఉన్నట్టుండి–

"అమ్మా! చిన్నన్నయ్య 6వ క్లాసుదాకా ఇంట్లోవుండి నీకు సహాయంచేసాడుకదా – 6 వ క్లాసు దాకా నేనూ ఇంట్లోనేవుండి నీకు సహాయంగా వుంటాను." అంది. అన్నపూర్ణ పద్మని దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకుంటూ–

"అమ్మకోసం మీరుచేసేత్యాగాలని ముందు రోజులకోసం వాయిదావేసి, ఇప్పుడైతే భోజనానికి రండి." అంది.

ఇవన్నిటినీ బాగా గమనిస్తోన్న మోహన్ ఆరోజు రాత్రి భార్యతో–"అమ్మా! నా తమ్ముడికి – చెల్లెలికి తల్లి లేని లోటు తీరుస్తున్నావు మేము నీకు బాగా ఋణపడిపోతున్నాం." అన్నాడు. అన్నపూర్ణ నవ్వుతూ

"మీ ఋణం ఇంకా పెరిగిపోయేలావుంది అంది.

"ఎందుకబ్బా?" అని ఆశ్చర్యపోయాడు మోహన్.

"మీకు పిల్లలులేని లోటు గూడా తీరబోతోంది." అంది. కొంచెం తల వంచుకుని కొంచెం సిగ్గుపడ్తూ. మోహన్ భార్యవైపే కాస్సేపు అదోలా చూచి – "థాంక్స్ అమ్మా"

## బొమ్మ హేమాదేవి

అన్నాడు-తర్వాత దగ్గరకుతీసుకుని ముద్దు పెట్టుకుంటూ. "మీకు గూడా థాంక్స్" అంది తన చెంపలకి అంటిన భర్త ఎంగిలిని తుడుచుకుంటూ—"నా కెందుకు థాంక్స్?"-

"ఈవిషయాన్ని - అందరు భర్తలు ఇంత చక్కని విధానంలో రిసీవ్ చేసుకోరు." అంది.

"ఈ మధ్య నువ్వు ఇంగ్లీషు పదాలుఒకటే వాడేస్తున్నావ్." అన్నాడు మోహన్ నవ్వుతూ

"పిల్లలను ఇంగ్లీషు మీడియంలోవేసారు కదా—వాళ్ళు నాతో తెలుగే మాటాడ్డంలేదు. నేను గూడా ఇహ మీతో ఇంగ్లీషులోనే మాటాడాలనుకుంటున్నాను" అంది మోహన్ గట్టిగా నవ్వాడు. అట్లా నవ్వుతోన్న భర్తవైపు-చాలాసేపు తృప్తిగాచూస్తో ఉండిపోయింది అన్నపూర్ణ.

* * *

అన్నపూర్ణకు వేవిళ్ళ వల్ల బాధ విపరీతంగా వుండేది. కడుపులో నీళ్ళుగూడా ఇమిడేవి కావు. వంటింట్లోకి వెళ్తే, కడుపంతా దేవినట్లయి ఉన్న ఫళంగా వాంతి అయ్యేది. ఐనా, తను వండకపోతే పిల్లలు,భర్తఇబ్బంది పడతారని, ఎంత కష్టమైనా వెళ్ళి ఇంతవండి వచ్చేసేది. వడ్డించుకుని వాళ్ళు తినేవాళ్ళు... కనే రోజులు దగ్గర పడుతున్న కొలది మనిషి బాగా నీరసంగా తయారైంది. కడుపు పెరిగిపోతూ ఉండటం వల్ల చాలా ఆయాస పడేది. ఐనా రవికి, పద్మకు ఏ లోటూరానిచ్చేదికాదు. వాళ్ళిద్దరికి స్నానాలు చేయించటం, తలదువ్వి అన్నం పెట్టడం, అన్ని పనులూ మామూలుగానే చేసేది. ఓ సారి.

"అమ్మా!" నువ్వు మళ్ళీ మామూలుగా ఎప్పుడౌతావు? నీ ఆరోగ్యం ఇంకా ఎప్పుడు కుదుట పడుతుందీ?" అని ఓ వైపు రవి, ఇంకోవైపు పద్మ వచ్చి కూర్చుని మహా దిగులుగా అడిగారు.

"మీ కన్నా చిన్న పాపాయి మనింటికి రాబోతుంది. ఆ పాపాయి రాగానే, నా ఆరోగ్యం బాగైపోతుంది... నేను ఎప్పటిలా మామూలుగా ఐపోతాను" అంది అన్నపూర్ణ.

" ఆ పాపాయి వస్తే ఈ కడుపు తగ్గిపోతుందా?" పద్మ అడిగింది.

"చెప్పానుగామామూలుగా ఐపోతానని..." పద్మ తలని చెంపలని నిమురూ అంది.

"మరి పాపాయి రాకపోతే?" చాలా పెద్ద సందేహం వచ్చింది తనకి అక్కడే వున్న మోహన్‌కు ఈ మాటకాస్త చీకాకుగా అనిపించి-

"వారేయ్! ఏమిట్రా ఆ పాడుమాటలు" అన్నాడు కోపంగానే—

"అదికాదన్నయ్యా...ఎవరో ఆ పాపాయి ఆ పాపాయికి ఎట్లాతెలుస్తుంది. తాను వస్తేనే మా అమ్మ ఆరోగ్యం బాగుపడుతుందని...?" అన్నాడు రవి.

"వాడి దృష్టితో చూస్తే అది పాయింటే" అంది అన్నపూర్ణ నవ్వుతూ ...

"ఆ పాపాయి ఎక్కడో లేదురా మీఅమ్మ కడుపులోనే వున్నాడు" అన్నాడు మోహన్.

"ఐతే మాత్రం! మన మాటలు ఆ పాపాయికి వినిపిస్తాయా?" పద్మ అడిగింది. చాలా పెద్ద అనుమానంగా పోజు పెట్టి.

"ఆ—వినిపిస్తాయి... ఇంత దగ్గరగా వుండగా వినిపించక పోవటం ఏమిటి?" రవి అన్నాడు.

"వినిపిస్తే పాపాయి ఎప్పుడో వచ్చేవాడు. తాను రాగానే అమ్మ ఆరోగ్యం బాగుపడుతుందని పాపాయికి మాత్రం మరి తెలియదా?" పద్మ అంది.


తంతి: 'అస్త్రాలమెక్'
ఫోన్: 76197
రిపబ్లిక్ డే శుభాకాంక్షలు
ఇంపీరియల్ డ్రగ్ కార్పొరేషన్
తాటాకులవారి వీధి
విజయవాడ-1.
ఆసుపత్రులు, తదితర ప్రభుత్వ సంస్థలకు
ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్
అండ్ హెల్త్ శాఖాధికారిచే గుర్తించ
బడిన సుప్రసిద్ధ సంస్థ



మిత్రులకు, అభిమానులకు, ఖాతాదారులకు,
రిపబ్లిక్ డే శుభాకాంక్షలు
గ్రామ్స్: 'డైమండ్'
ఫోన్స్: ఆఫీసు: 76602 & 76073
వసతి: 76093
బయ్యాన భీమయ్య అండ్ కో
అన్నిరకముల జనపనార వస్తువుల
వ్యాపారస్తులు
విజయవాడ-1.

● ఓ వ్యక్తి బస్సుముందుకు వచ్చి తక్కున తలెత్తిచూడటం మొదలెట్టాడు. అతనిచుట్టుప్రక్కల జనం అతనిచుట్టూ చేరి అతనిలాగే తలెత్తి చూడటం మొదలెట్టారు. ఓ తెలివైన కుఱ్ఱవాడు అటుగా వెళ్తూ ఈ వింత చూసి "ఎందుకలా చూస్తున్నారు?ఏముంది అక్కడ?"అని ప్రశ్నించాడు. "నాకేం తెలియదు అతను చూస్తుంటే నేను చూస్తున్నాను"అంటూ తనముందు వ్యక్తిని చూపించాడు. అలా అందరూ చెప్పు కుంటూ వెళ్ళారు. చివరకు అసలు వ్యక్తిని ప్రశ్నించాడు. దానికి అతను నవ్వుతూ "నాకు మెడనరం పట్టి అలా చూస్తున్నాను. మీరంతా ఏం చూస్తున్నారు?" అంటూ ప్రశ్నించాడు. జనం తెల్లమొహం వేశారు.

—జోషి & మోహన్

"బాగుంది. ఆ పాపాయికి మన అమ్మ, అమ్మ ఎందుకౌతుంది ?" రవి అన్నాడు అసహనంగా...

అన్నపూర్ణ కళ్ళనిండా నీళ్ళు వచ్చాయి... పిల్లలకు తన మీద ఎంత నమ్మకం. ఎంత ఆత్మీయత-అని. మోహనేమో..."ఓ రేయ్ రవీ! ఓసేవ్ పద్మా! మీరిద్దరూ ఈ ఇంట్లోఉంటేనే ఈ అమ్మ మీ అమ్మఐందికదా ఇహ ఆమె కడుపులోనే ఉన్న పాపాయికి ఈ అమ్మ—అమ్మ కాకుండా ఎట్లా పోతుందిరా?"అన్నాడు.

"అంటే ఆ పాపాయి మా అమ్మకు మా కన్నా దగ్గరా ?" పద్మ అడిగింది. మోహన్ ఏదో అనబోయాడు. అంతకన్నా ముందే అన్నపూర్ణ "కాదు" అంది.

ఇదంతా జరిగిన రోజే — అన్నపూర్ణకు ప్రసూతి నొప్పులు వచ్చాయి. ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేసారు. ప్రసూతప్పుడు నరక యాతన అనుభవించింది. అప్పుడుప్రత్యేకంగా డాక్టరుని డెలివరీ రూంలోకి భర్తను పిలుచుకుని "ఇంక తాను బ్రతుకనని — పిల్లలని కంటికి రెప్పల్లా చూచుకొమ్మని. భర్త కిష్టమైతే ఇంకో పెళ్ళి చేసుకొమ్మని ఐతే పిల్లలకు ఇబ్బంది మాత్రం కలగకూడదని—" మోహన్నిఒకి మాట తీసుకుంది. "నీకేం కాదునువ్వు బాగై పోతావు" అని మోహన్ అంటే "బాగై పోను- నా పని ఐపోయింది. నా ప్రాణాలు పోతున్నాయి. పిల్లలు...మీరు... జాగ్రత్త" అని కళ్ళు ఒత్తుకుంది.

"మేమేం కాము—నీకు ఏం కాదు అన్నూ! నువ్వు పాపాయిని కని చక్కగా ఇంటికి వస్తావు" అన్నాడు మోహన్ భార్య ముఖం అంతా నిమురుతూ—అన్నపూర్ణ భర్త చేతిని కొంచెం విసురుగా తొలగిస్తూ.

"ఇంటికి వచ్చినా మీకు నాకు చెళ్ళు... ఛీ...ఛీ...పాడు అబ్బ! ఈశ్వరా...అమ్మా" అంటూ నొప్పితో మెలికలు తిరిగి పోసాగింది. మోహన్‌కు భయం పుట్టుక వచ్చి. డాక్టరు దగ్గరకు పరుగెత్తాడు...'డాక్టర్ ఎలాగైనా నా భార్యను కాపాడండి' అంటే డాక్టర్ నవ్వి... "మొదటి కాన్పు. కనేముందు ఆ కాస్త బాధ లేకుండా పాప ఎలా పుడుతుంది ? పైగా-మీ భార్య కడుపులో ఇద్దరు పాపలున్నారు." అంది.

"ఇద్దరు పాపలా ?" అడిగాడు శరీరం అప్పటికప్పుడే తక్కుతోన్న చెమటల్ని తుడుచు కుంటూ.

"ఇద్దరైతే ఏం...అవన్నీ మేము చూచుకుంటాం. మీరు నిశ్చింతగా ఉండండి" అని చెప్పి. అన్నపూర్ణ దగ్గరకు వెళ్ళింది డాక్టర్. అక్కడ అన్నపూర్ణ హాస్పిటల్ ఎగిరిపోయేలా కేకలు పెడుతోంది. మోహన్ పరిస్థితి చాలా అయోమయంలో పడిపోయింది. తన తల్లి కన్నప్పుడు చూచాడు. ఆమె ఇంట్లోనే కనేది. మంత్రసాని వచ్చిన కొంచెం సేపటికి పాప కేర్—కేర్ మన్న చప్పుడు వినిపించేది. అన్నపూర్ణకు ఏమైనా ఔతుందా ? అన్ను లేకపోతే తాను బ్రతగ్గలడా యోచిస్తున్నాడు. ఉన్నట్టుండి అన్నపూర్ణ అరుపులు ఆగిపోయాయి. ఇంకొంచెం సేపటికే పాపలు ఏడ్చినచప్పుడు తర్వాత కాస్సేపటికి డాక్టరు పిల్లలిద్దర్నితెచ్చి మోహన్‌కు చూపించింది. 'నా భార్య ఎట్లాగుంది ? అని అడిగితే—

"నిదుర పోతోంది-డిస్టర్బ్ చేయొద్దు... సాయకాలం ఆమెతో మాటాడుదురుగాని ... ఊ( ఓ కొడుకు, ఓ కూతురుచక్కగాఉన్నారు. ఇద్దరు ఏమంటారూ ?" అడిగిందిమోహన్ను.

మోహన్ చిన్నగా నవ్వినట్టు చేసి వూరుకున్నాడు..."పాపల్ని ఎత్తుకుంటారా ?"నర్సు అడిగింది. "ఎందుకులెండి" అన్నాడు సిగ్గు పడుతూ...

సాయింకాలం పద్మని, రవిని. తీసుకుని మోహన్ హాస్పిటాల్‌కి వచ్చేసరికి. మంచం మీద కూర్చుని కాఫీ తాగుతోంది అన్నపూర్ణ. "ఎలాగుంది ?" అని మోహన్ అడిగితే "నాకేమైంది—బాగానే వున్నాను" అంది. రవి. పద్మ తొట్టెల్లో ఉన్న పాపల దగ్గరికి వెళ్ళారు. మోహన్ అన్నపూర్ణ మంచానికి దగ్గరగాకుర్చీ జరుపుకుని కూర్చుని కాస్సేపు భార్యవైపు అదోలా చూచి—"నువ్వు మళ్ళీజన్మ ఎత్తావు అన్నూ!" అన్నాడు. కొంచెం ఆగిఅన్నపూర్ణ "తాను చచ్చిపోయేంత బాధపడి. ఇంకోజీవికి జన్మ ఇస్తుంది.స్త్రీ ఐనా ఆ జన్మఎత్తినవాళ్ళెవరికి ఈ విషయం స్త్రీ గురించి గుర్తింపే ఉండదు." అంది బాధగా.

"సమానమైన అధికారాల గురించి అంటున్నావా ?" మోహన్ అన్నాడు నవ్వుతూ.

"సమానమైనవి కాదండీ-ఎక్కువ అధికారాలు కావాలి."

"ఛంపావ్ పో-" అని కొంచెం గట్టిగా నవ్వాడు మోహన్.

"ఈ సాంఘిక నియమాలు—రీతులు—రివాజులు...ఇవన్నీ మళ్ళీ ఎవరైనా. ఓ మనిషి రాయాలండీ...పరిపూర్ణమైన జ్ఞానంతో, సంస్కారంతో, తల్లి అంటే ఏమిటో తెలిసిన ఓ మహామనిషి చేత రాయించాలి... అడ్డమైన వాళ్ళు రాస్తే అన్నీ అడ్డదిడ్డంగానే ఉంటాయి" అంది.

"ఇదేమిటి ఈ రోజు నువ్వు ఇట్లామాట్లాడ్తున్నావూ ?" ఆశ్చర్యపోయాడు మోహన్.

"మీకు తెలుసుకదా—మా అమ్మని మా నాన్న వదిలేసారని..."

"అవన్నీ ఇప్పుడెందుకు అన్నూ ?" కుర్చీలో నుంచి లేచి. మంచం మీద కూర్చుని భార్యని ఆప్యాయతగా నిమురుతూ అన్నాడు మోహన్.

"పిల్లలపై తల్లికి అధికారం లేదని. మా

నాన్న మా అమ్మదగ్గర్నుంచి—నన్ను తన దగ్గరకు కోర్టుద్వారా పిల్చుకున్నారు..." అని కొంచెం ఆగి—

"అంటే ఇప్పుడు పుట్టిన ఈ పిల్లలపైన గూడా నా అధికారం అంతేకదా?" అడిగింది.

"ఇప్పుడు నీ ఆరోగ్యం బాగాలేదు-అట్లాటి సీరియస్ విషయాలు యోచించగూడదు. ఐనా మనుషులంతా—మీనాన్న గారిలా వుండరు..."

"ఐనా ఇట్లా పక్షపాతపు రూల్సు అన్నీ పెట్టి, దాన్ని న్యాయశాస్త్రం అని అంటున్నారు కదా ?"

"ఇప్పుడు దాంతో మనకు ఏం అవుసరం చెప్పు?"

"ఎందుకవసరం ఉండదు-మనము ఈ సమాజంలోని వాళ్ళమే కాదా...ఒకే రకంగా ఒకేసారి ఒక్క కడుపులో నించే ఒకే విధానంగా ఇందాక పుట్టిన మీ కూతురు కు—కొడుక్కు అవుసరం ఐతే ఇట్లాటి న్యాయస్థానం నుంచే కదా న్యాయం దొరికేది ?" అని ఉన్నట్టుండి ఏడిచింది అన్నపూర్ణ. ఆమె ఎన్నడూ కంటతడి పెట్టటంగాని, ఈ కొంచెం గట్టిగానైనా మాట్లాడం గాని పిల్లలు చూళ్ళేదు అందుకని రవి, పద్మ అన్నపూర్ణ దగ్గరకు వచ్చి చెరోవైపు నిల్చుని "ఏంజరిగిందమ్మా?" అడిగారు. వెంటనే అన్నపూర్ణ కళ్ళు తుడుచుకుంది. "ఆ పాపలు నిన్నుఏమైనా కష్టపెట్టారా ?" పద్మ అడిగింది. తొట్టిలో ఉన్న పిల్లల వైపు చూపిస్తూ. "లేదమ్మా-లేదు"అని మాట మార్చి.

"ఈ రోజు మీరు బడికివెళ్ళరా? భోజనం ఏం తిన్నారు ?" అని పిల్లలను మాటల్లోపెట్టి అసలు మాటను మరిపించింది అన్నపూర్ణ.

తర్వాత 5-6 రోజులకు అన్నపూర్ణను ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకువచ్చారు. భర్తవైపు బంధువులుగాని, తనవైపు బంధువులుగాని చెప్పుకోతగ్గ వాళ్ళు లేకపోవటం వల్ల, హాస్పిటల్ నుంచి వచ్చిన్నుంచి ఇంట్లో చిన్న చిన్న పనులు కూర్చున్న చోట తానే చేసేది. మిగతా పనులు మోహన్-రవి, పద్మ చేసుకునేవారు. మోహన్ పి. డబ్ల్యు. డి. లో సూపర్‌వైజర్‌గా ఉండేవాడు. డబ్బుకిఇబ్బంది ఉండేదికాదు. వస్తువులన్నీ అప్పటికీ చౌకగా వుండేవి. ఐనంతలో దర్జాగా వుండి, నెలకింత డబ్బు వెనక వేసేవాళ్ళు. ఐతే ఇద్దరుపిల్లలను ఒక్కసారి పెంచటం, సవరించటం అన్నపూర్ణకు చాలా ఇబ్బంది ఐయ్యేది. రాత్రంతా నిదుర ఉండేది కాదు. అమ్మాయికి పాలిచ్చి తడిగుడ్డలు మార్చి ఉయ్యాలలో వేసేసరికి, అబ్బాయి లేచేవాడు...అబ్బాయికి పాలిచ్చి మిగతా సవరణలు చేసేసరికి అమ్మాయి మెదిలేది. దినమంతా ఒంటిపిల్లలు చక్కగా నిదురపోయేవారు. అప్పుడు తాను నిదురపోవడానికి అన్నపూర్ణకు వీలుండేది కాదు. ఏదో ఓ పని ఉండేది. ఎంత ప్రయత్నించినా కాస్సేపు ఒరుగుదామంటే వీలయ్యేది కాదు... పోతే ఆకలి మితిమీరి వుండేది. సుష్టుగా భోంచేసేది. పిల్లలకు తల్లిపాలు కడుపునిండా దొరికేవి. 3వ నెల వచ్చాక, అమ్మాయిపేరు తార అని, అబ్బాయి పేరు విజయ్ అని పెట్టుకున్నారు. మూడునెలల పాపలయ్యాక, రవి, పద్మ తార విజయ్‌లను ఎత్తుకోగలిగేవాళ్ళు... పిల్లలకి ఏడాది వచ్చే సరికి అన్నపూర్ణ తలప్రాణం తోకకు వచ్చింది. ఉన్నట్టుండి 'మైలలు' అని పిల్లలకు బేదులు, వాంతులయేవి... అవి తగ్గగానే కళ్ళకు-వచ్చేవి... చెవిలో చీమని,


*With the Best CompliMents of*

**NALLI**

*FAMOUS FOR*

LATEST DESIGN

BEST QUALITY

SILK SAREES


Phone: 444115, 445657

NALLI CHINNASAMI CHETTY

**SILK CLOTH & PIECE GOODS MERCHANTS**

**Thiyagarayanagar (Opp. Panagal Park)**

**MADRAS-600 017**




జ్వరం అని వళ్ళు రావటం వచ్చిన రోగం పిల్లలకు మళ్ళీరాక. రక రకాల అనారోగ్యాలతో చాలా ఇబ్బంది పడింది అన్నపూర్ణ.

తారకు, విజయ్‌కి సంవత్సరం నిండిన రోజు మోహన్, అన్నపూర్ణతో "పిల్లల్ని పెంచటం తల్లికి చాలా పెద్దయాతనే సుమా!" అన్నాడు. "మాటి మాటికి ఆ మాట ఎందుకనుకోవాలి?" అంది అన్నపూర్ణ. మోహన్ చేతికి తారనిచ్చి విజయ్‌కి క్రొత్త గుడ్డలు తొడిగిస్తూ...

"చూడబోతే ఈ సంసారం పెద్ద సాధన అని... ఈ బాధ్యతలన్నీ పరీక్షలేమో—జీవితం ఓ తపస్సేమో అనిపిస్తుంది" అన్నాడు.

"ఈ రోజు మీకు ఆఫీసు పనిలేనట్టుంది." అని గుడ్డలు తొడిగిన విజయ్‌ను భర్త చేతికిచ్చి భర్త చేతిలోని తారను తాను తీసుకుని తారకు గుడ్డలు వేయసాగింది.

"అదికాదు అన్నూ! అంత నరకం అనుభవించి, పిల్లలను కని, తన రక్తాన్ని పాలగా మార్చి పిల్లల కడుపులు నింపి, ఏమాత్రం అసహ్యించుకోకుండా మల మూత్రాలు భరిస్తూ...ఒక్కటనే ఏమిటి...కంటికి రెప్పలాగా... ఇంకా చెప్పాలంటే- ప్రాణాలన్నీ పిల్లలపై పెట్టుకుని వాళ్ళను పెంచితే పిల్లలు కన్నవాళ్ళకు ఏమైనా చేయగలరా? చేస్తున్నారా కన్నవాళ్ళ గురించి ఒక్క క్షణమైన సీరియస్‌గా యోచించగలరా? అందరిదాకా ఎందుకు ఈ రోజు నిన్ను చూస్తోంటే-నాతల్లి నాకు గుర్తుకు వస్తోంది, అన్నూ! "చివరి మాటలు బొంగురు పోయిన కంఠంతో అని కొంచెం ఆగి మళ్ళీ "మా అమ్మగూడా నాకు ఇవన్నీ ఇట్లాగే చేసింది. కాని నేను మా అమ్మకోసం ఏం చేయగలిగాను. ఏం చేయలేదు... ఆమె చచ్చిపోయిన ఇంతకాలానికి-అమ్మ గురించి ఈ రోజు యోచిస్తున్నాను. నా గురించి అమ్మ ఎన్ని ఆశలు పెంచుకుందో! కాని..." అని ఆగిపోయాడు. మోహన్ తన కళ్ళలోకి నీళ్ళు రాకుండా చాలా జాగ్రత్త పడ్డాడు... ఐనా కళ్ళలోకి నీటి తెర—వచ్చి పోయింది. కొంచెం ఆగి అన్నపూర్ణ "చెట్టు పుష్పించి ఫలించటానికి కారణమైన (నీళ్ళు) ప్రతి ఫలం ఏమీ కోరవు" అని రవీంద్రనాధ్‌టాగూర్ అన్నారట... అత్తయ్య మీ నించి ఏమీ కోరి వుండదండీ" అంది.

"అమ్మకోరకపోయినా,నాబాధ్యతలున్నాయి 17 ఏళ్ళ కొడుకును అమ్మకోసం ఏం చేయలేక పోయాను..."

"ఇప్పుడు బాధ పడ్డంలో అర్థం ఏముంది చెప్పండి" అని రవిని పద్మను పిలిచి పిల్లలిద్దరను వాళ్ళకిచ్చి-'జాగ్రత్త' అని చెప్పి భర్తకు దగ్గరగా వెళ్ళి కూర్చుని అతన్నంతా నిమురుతూ

"అత్తయ్య గురించి ఇప్పుడు మీరు ఆలోచించి ఏం ప్రయోజనం! ఐనా మీతో ఆమె ఏమి ఇబ్బంది పడలేదు. అట్లా అనుకుంటే మీ మనస్సుకు కొంచెం తృప్తిగా ఉంటుంది" అంది మోహన్ భార్యవైపు మమకారం నిండిన చూపుల్తో చూచి... తమని ఎవరైనా గమనిస్తున్నారు అన్నయోచనైనా లేకుండా గట్టిగా కౌగలించుకుని, అన్నపూర్ణ తలమీద ముద్దు పెట్టుకుంటూ-

"ఔను...నిజమే అని మళ్ళీ "తల్లి ప్రాముఖ్యత గురించి చిన్నతనం లోనేపిల్లలకుఇంట్లో బడిలో గూడా అప్పుడప్పుడైన, ఎవరో ఒకరు చెప్తూవుంటే" అన్నాడు.

"ఎందుకు చెప్పలేదు...మాతృదేవోభవ—పితృదేవోభవ అని..."

"ఆ చదువులన్నీ పోతున్నాయి..."

"పోనీయ గూడదు..." అని "ఇహ లేవండి. టిఫిన్ రెడీగా వుంది" భర్తతో అని "పద్మా, రవీ రండర్రా..." అని కేకేసింది అన్నపూర్ణ.

భోజనాలప్పుడు పద్మ, "అమ్మా! ఈరోజు చిత్రాన్నం, సిరా, బజ్జీలు చేస్తానన్నావు చేయలేదా?" అడిగింది. "ఇంతపొద్దున్నే ఎట్లా చేస్తుంది?" రవి పద్మవైపు ఉరిమి చూస్తూ అడిగాడు.

"నువ్వు 7 గంటలదాకా పడుకుంటావు— అమ్మకు సహాయం చేస్తే ఏం?" పద్మ అడిగింది రవిని. "నాకోరోజు ఇంగ్లీష్ టెస్ట్ఉంది లేకపోతే చేసేవాణ్ణి నువ్వెందుకుచేయలేదూ? పళ్ళు అరిగిపోయేలా తోముకుంటూ కూర్చుంటావు..." రవి అన్నాడు...పద్మ ఇంకేదో అనబోతోంటే మధ్యలోనేఅన్నపూర్ణ "అవన్నీ మీరు సాయంకాలం ఇంటికివచ్చేసరికిసిద్ధంగా వుంటాయి గాని మీరు దెబ్బలాడకండి. తొందరగా తిని టిఫిన్లు తీసుకుని వెళ్ళండి వినిపించిందా?" అంది.

"ఊఁ" అంటూ తలాడించారు ఇద్దరూ.

అన్నపూర్ణ చాలా సేపు తంటాలు పడితేనే గాని తార, విజయ్ నిదురపోలేదు... వాళ్ళు పడుకున్నాక వంటింట్లో జొరబడి గబగబా వంట తయారు చేసింది. భర్త కిష్టమని ఇన్ని పూరీలు ఊరగాయ గూడాచేసింది. ఇద్దరుపెద్ద పిల్లలు తాను భర్త నలురికిగాబట్టి ఇన్ని ఐటమ్స్ చేసినా తొందరగానే ఐపోయింది వంట... కాళ్ళు చేతులు ముఖం కడుక్కొని నుదుట కుంకుమ రాసుకొనిఅన్నపూర్ణముందు గదిలోకి వచ్చేసరికి ఇంటికి వస్తోన్న పద్మ కనిపించింది. ఇంటికికొంచెందూరానరోడ్డుంది ఆ రోడ్డుమీదనుంచి వస్తోంది పద్మ.అమ్మాయి నడకలో కొంచెం భేదం కనిపించింది. అటువైపే రెండునిముషాలు చూచి ఇంకఆగలేక ఆతురతగా—పద్మకు ఎదురుగా వెళ్ళింది అన్నపూర్ణ ...అన్నపూర్ణ ఏదో అడగబోతోంది- "అమ్మ...జ్వరం-వాంతి గూడా అయింది." అంది పద్మ, మరీ నీరసంగా... అన్నపూర్ణ ఇంకేం యోచించకుండా పద్మను చంకలో వేసుకుని ఇంటికి తీసుకొచ్చి మంచంలో

పడుకోబెట్టి శాలువ కప్పింది. చిన్నపిల్లలిద్దరూ లేచారు. అటువైపు వెళ్ళబోతోంది "అమ్మా" రవి పిలుపు. "హారేయ్ రవీ! నువ్వు చిన్న పాపల్ని చూడు నేను పద్మకు జ్వరంచూస్తాను

"పద్మకు జ్వరం వచ్చిందా? మరి చిత్రాన్నం—సిరా పద్మ తినదా?"

రవి అడగానే "నువ్వుముందువెళ్ళు ఇక్కడ్నించి" కోపంగా అంది.

పద్మఒళ్ళు సెగలు కక్కుతోన్నంత వేడిగా వుంది... ఆ ఆందోళనతో వుంది అన్నపూర్ణ "అమ్మా చలిగా వుందే" ఓ వైపు వణుకుతోనే అంది పద్మ...రగ్గు తీసుకురావటానికి ఇంకోవైపు అన్నపూర్ణ వెళ్ళేసే వుంది భళ్ళు మనివాంతి చేసుకుంది పద్మ. ఇంకోవైపు చిన్నపిల్లలిద్దరూ తీరుబాటు లేకుండా ఏడుస్తున్నారు. రవివాళ్ళతో తంటాలుపడ్తోన్నాడు... అన్నపూర్ణ పద్మకక్కిందంతా శుభ్రం పరచి పద్మ నోరు కడిగి – రగ్గు తెచ్చి కప్పి—

"ఇప్పుడు ఎట్లా వుంది? కొంచెంసేపైతే మీ అన్నయ్య వస్తారు. డాక్టర్దగ్గరకువెళ్దాం" అంది.

"ఇప్పుడు - తల నొప్పి — కొంచెం చలి గూడా తగ్గింది" అంది పద్మ. ఈ లోగా మోహన్వచ్చాడు. పద్మ వైపు చూచి—"ఏమైందీ-అది పడుకుందిఎందుకూ?" అడిగాడు.

"ముందు డాక్టర్ దగ్గరకు వెళ్దాం అండీ-తర్వాతే మీకు కాఫీ గూడా..." అంది అసహనంగా అన్నపూర్ణ.

"అమ్మా! తార వినటంలేదు..." రవి కేకవేసాడు...అన్నపూర్ణ అటు వెళ్ళి, తారను తన చంకలోకితీసుకుని - ఇటువచ్చేసరికి మోహన్, పద్మ పడుకున్న మంచం మీద కూచుని - "ఏమైందే పద్మా?" అడుగుతున్నాడు..."దాన్ని పలకరించకండి-ఇప్పుడే వాంతి చేసుకుంది-చలిఅంటే రగ్గుకప్పాను... దానికి విపరీతమైన జ్వరంవుంటుంది - డాక్టరు దగ్గరకు వెళ్దాంపదండి" అంది. మోహన్ పద్మ మీది రగ్గుని సవరించిలేస్తూ—

"ఆరుగంటలకుగాని-డాక్టరు రాడు...ఐనా నీకింత గాబరా ఎందుకూ? జ్వరమేగా తగ్గిపోతుంది" అన్నాడు. అన్నపూర్ణ సమాధానం ఏం ఇవ్వలేదు-దీర్ఘంగా ఊపిరి పీల్చుకుని - భర్త వైపు కోపంగా చూడబోయిందల్లా - ఆటు చూడనైనా చూడకుండా ముఖం తిప్పుకుని - వంటగదివైపు వెళ్ళిపోయింది.

ఆరున్నరకు - పద్మని మోహన్ డాక్టరు దగ్గరకు తీసుకవెళ్ళాడు..."ఏం ఫరవాలేదు—నయం ఔతుంది. తగ్గకపోతే - రేపు తీసుకురండి" అని చెప్పి మందిచ్చి పంపించాడు డాక్టరు. ఆ మాటే ఇంటికివచ్చాక, మోహన్ అన్నపూర్ణతో చెప్పాడు...రాత్రి 8,9 గంటలకు పద్మకు చెమటపట్టి జ్వరంతాడింది. ఐతే నార్మల్కురాలేదు పద్మ పాలు త్రాగమన్నా త్రాగకుండా అట్లాగే నిదురపోయింది. రవి మాత్రం సుష్టుగా తిని-"ఈసారి చిత్రాన్నం-బజ్జీలుచేయకమ్మా. గారెలు, కేసరీ బాత్ చేయి..." అని చెప్పి భోజనం మీది నుంచి లేచి "ఆ కంచాలని నేను ఎత్తేస్తానమ్మా - నువ్వు పద్మ దగ్గరకు వెళ్ళు..."అని ఎంతో బుద్ధిగా చిలకపలుకులు పలికి. "అబ్బ! బాగా తిన్నట్టున్నాను-ఆయాసం ... నిదుర...ముంచుకవస్తోంది-కాని కంచాలు ఎత్తాలేమో..." అనుకుంటూ - అనుకుంటూ - పక్కగుడ్డలున్న గడించి మీదపడుకుని నిదురపోయాడు. తన పనంతాతీరాక అన్నపూర్ణ రవిని తీసుకొచ్చి మంచంమీద పడుకోబెట్టి-"అలసిపోయినట్టున్నాడు-నిదురపోయాడు—"అంది భర్తతో-

"అన్నం ఎక్కువై నిదురపోయాడు...ఈ రోజు వాడి చదువు సున్న అన్నమాట - పిల్ల


*With Best Compliments from*

# Sri Venkateswara Ceramic Industries

## APPAKA MUNISWAMY SONS

**BHIMADOLE.** West Godavari Dt. A. P.

*Manufacturers of*

HIGH CLASS CERAMIC WARE, JARS, FIRE BRICKS

*Managing Partners*

APPAKA DHARMA RAO • APPAKA BHIMESWARA RAO

లకు కొంచెం అన్నం తక్కువపెట్టాలి అన్నా" అన్నాడు మోహన్.

"ఈ రోజు పండుగ అని రెండు మంచి వంటలు చేస్తే - రుచిగా అనిపించాయేమో కొంచెం ఎక్కువతిన్నాడు. పండుగపట్నానికి గూడా పిల్లలు—అన్నం కడుపునిండా తినొద్దు అంటే ఎట్లాగండీ?" "అంది. 'బ్రతకటానికోసం తింటాం అన్నం! తినటానికోసం బ్రతకం...'" అని మోహన్ ఇంకా మాటాడ్డం ఇష్టంలేక ఊరుకున్నాడు.

ఓ పర్యాయం రాత్రి. రవి లేచి వాంతిచేసుకున్నాడు...గాబరాపడి లేచి చూస్తే రవికి జ్వరం.. అన్నపూర్ణ హడలిపోయింది ... పైగా గొంతులో నొప్పి అనసాగాడు రవి... ఆ రాత్రి ఏం చేయాలో తోచలేదు. ఓ వైపు చిన్న పిల్లలిద్దరూ - ఇంకోవైపు జ్వరాలతో పిల్లు - మరో వైపు తెల్లవారగానే భర్తకు వంట - ఆఫీసుకెళ్లాలని భర్త తొందరచేస్తాడేమోనని భయం, విసుగా, చిరాకుగా అనిపించింది. రవికి తనకు తోచిన చిన్న చిన్న చిట్కాలు వాడింది. ఉప్పువేసిన వేడినీళ్ళతో గార్గిల్ చేయించింది. పిల్లలతో కొంచెం తెరిపి దొరకగానే. భర్తను నిదురలేపి.

"మీరు ఆఫీసుకి వెళ్లాలని తొందరపెట్టకండి — రవికి గూడా జ్వరం అందుకుంది - ముందు మీరు పిల్లలని డాక్టర్ దగ్గరకు తీసుకవెళ్ళండి-" అని బ్రతిమాలుతున్న ధోరణిలో- దిగులుగా ముఖం పెట్టి అంది. మోహన్‌కు ఏమనిపించిందో—భార్యని దగ్గరకు తీసుకుని— "పిల్లలకి ఇట్లా వుండగా నేను ఆఫీసుకి ఎలా వెళ్ళగలను అన్నా! రేపు సెలవుపెడతాను... నువ్వు దిగులు పడకు...అంతా సర్దుకుంటుంది...రోగాలు మనుషులకి రాక చెట్లకి గుట్టలకివస్తాయా?" అన్నాడు.

తెల్లవారాక డాక్టర్ దగ్గరకు తీసుకవెళ్తే పిల్లలిద్దరికీ 'డిఫ్తీరియా' అని_వాళ్ళిద్దర్నీ హాస్పిటల్లో అడ్మిట్ చేయాల్సివుంటుందని చెప్పాడు. పిల్లలతోపాటు హాస్పిటల్లో ఓ మనిషి ఉండవచ్చు అని చెప్పాడు. మోహన్‌కు. అన్నపూర్ణకు సగం ప్రాణాలు ఎగిరిపోయినట్టుగా అనిపించింది. హాస్పిటాల్లో అన్నపూర్ణ పిల్లలతోఉంటే చిన్న పిల్లలను ఎవరు చూస్తుంటారు. భర్తకు వంట ఎవరుచేయాలి? భర్త హాస్పిటాల్లో పిల్లలకు సేవచేయలేడు. పైగా రవిని మగవాళ్ళ వారులో-పద్మని ఆడవాళ్ళ వారులో చేర్చారు...తిరిగి పెద్ద పిల్లలు ఆరోగ్యవంతులై ఇంటికి వచ్చేంతవరకు ఆ దంపతులిద్దరూ అష్టకష్టాలుపడ్డారు...డబ్బుని - శ్రమని నీళ్ళలా ఖర్చుచేసి. వాళ్ళుయంత్రాల్లా పనిచేసి_మనస్సులని రాళ్ళలా చేసుకుంటేనే గాని ఆ నెలరోజులూ గడవలేదు...అప్పుడు వాళ్ళిద్దరికీ జీవితం చాలా భయంకరంగా కనిపించింది. పిల్లలు బాగై మామూలుగా మళ్ళీ స్కూళ్ళకి వెళ్ళటం ఆరంభంకాగానే-'కష్టాలు గుట్టల్లావచ్చి-తెప్పల్లా ఎట్లా తేలిపోతాయి!' అనుకున్నారు.

కవలపిల్లల తర్వాత అన్నపూర్ణకు మళ్ళీ పిల్లలు పుట్టలేదు. వాళ్ళకైనా ఈ ఉన్న నలుగురితోనే నాలుగు లోకాలు కనిపిస్తున్నట్టుగా వుండేది. ఇంకా పిల్లలు కావాలన్నయోచన



## నీలాటిరేవుకాడ

రాలేదు. 1, 2 సార్లు 'మళ్ళీ పిల్లలు ఎక్కడ పుడ్తారో' అని భయపడ్డారు. గాని - ఆ సూచనలు ఏవి కొన్ని ఏళ్లైనా కనిపించకపోయేసరికి ఈశ్వరుడు రక్షించాడు అనుకున్నారు. పద్మ 10 వ లోకి రాగానే "పద్మకోసం నేను అబ్బాయిని చూచానండీ అంది భర్తతో అన్నపూర్ణ కొంచెం దూరం బంధుత్వంగల రమణని దృష్టిలో పెట్టుకుని...

"బాగా ఉంది. పెళ్ళి చేస్తే మరి చదువు?" అడిగాడు మోహన్.

"చదువు ఇంతటితో అఖరు..." నవ్వుతూ అంది.

"పద్మ ఒప్పుకోవద్దూ...ఏ బి.ఏ. నో చదువుతానని-ఉద్యోగంచేస్తానని అంటుందేమో!"

"నా వరకు నాకు. ఆడపిల్లలు, ఉద్యోగాలోకి వెళ్ళకుండా ఇంటి పట్టున ఉండి ఇల్లును భర్త. పిల్లలను చూచుకోవటం, చక్కగా హాయిగా అనిపిస్తుంది. భర్త బుద్ధిమంతుడు-కొంచెం సంపాదనపరుడు ఐతే - భార్య ఉద్యోగపు గొడవపెట్టుకోకపోవటమే నయం. ఇల్లు-ఇల్లాలు కళ కళ లాడుతున్నట్టుగా వుంటుంది. ఏ వయస్సుకు తగ్గ అందాలు ఆ వయస్సుకు ఉంటాయండి చదువుల్లో పడ్డ ఆడపిల్లలకు-వయస్సంతాపోయాక మొగుడు దొరుకుతాడు...పైగా ఇటు ఇల్లూ - అటు ఆఫీసుకు సరైన విధానంలో న్యాయంచేకూర్చలేదేమో అని నా అభిప్రాయం" అంది.

"అది నిజమే - నీవరకు నువ్వు ఇలా అనుకోవటం బాగానే వుంది. కాని పద్మ తన వరకు తాను ఏమనుకుంటుందో గూడా చూడాలిగా మరి" నవ్వుతూ అన్నాడు మోహన్_

"మా వరకు మేము_ఒక్కనిర్ణయానికే వచ్చామండి-" అంది అన్నపూర్ణ.

మోహన్ క్షణం భార్య వైపు అదోలా చూచి - "అన్నా! నువ్వు అసాధ్యురాలివి సుమా" అని మళ్ళీ వెంటనే-ఐతే నీ దృష్టిలో- ఎవరైనా ఓ అబ్బాయి గూడావుండాలి. ఆ వివరాలు_పెళ్ళి ముహూర్తం ఎప్పుడుపెట్టాలనుకుంటున్నావో - అన్నీ ఏకంగాచెప్పేయి." అన్నాడు.

అన్నపూర్ణ రమణ కుటుంబానికి - తమ కుటుంబానికి గల బంధుత్వం చెప్పి-

"అబ్బాయి బిఎస్‌సి., అగ్రికల్చర్ చేసాడు— కాని ఉద్యోగంచేయటంలేదు. తనకున్న కొంచెం భూమి తానే సాగుచేసుకుని క్యాష్‌గ్రాప్స్ పెడ్తాడట...ఆ భూమిదగ్గరే చిన్న ఇల్లు — కొన్ని కోళ్ళు. ఆవులు పెట్టుకుని పాలు — గుడ్లు — మేకలబేరం గూడాచేస్తాడట... అబ్బాయి చూడ్డానికి బాగానే ఉంటాడట. స్వభావం గూడా మంచిదని చెప్తుంటారు...కట్నకానుకల గురించి పట్టింపులులేవట. అబ్బాయిని లేతవయస్సే కాని ఉద్యోగంలేదని— పాలు. గుడ్లు. మేకలు అమ్మేవాడికి పిల్లనివ్వమని - అంటున్నారట. మనకిష్టమైతే_కార్తీకమాసంలో పెళ్ళి పెట్టుకోవచ్చు..." అంది.

ఊ..." అన్నాడు...మోహన్ అదోలా...అన్నపూర్ణ ఏదో చెప్పబోయింది—ఈ "గానే మళ్ళీ మోహన్ "ఆడ పిల్లలు - అవసరం ఐతే ఉద్యోగంచేయగలిగే స్థితిలోఉం

డాలి_అన్నా! కాలం మారుతోంది_దానికి తగ్గట్టుగా మనం నడుచుకోవటం - అవసరం" అన్నాడు.

"పెళ్ళి తర్వాత పద్మ కుట్టు, వంటలు ఇట్లాటి వేవో నేర్చుకుంటుంది. కాలేజీ చదువులా వీటికి ఏళ్ళ పర్యంతం చదవాల్సివుండదు. రోజంతా ఆఫీసులోనే ఉండాల్సివచ్చినట్టు_ఇక్కడ ఆ అవసరంవుండదు...పైగా ఆఫీసులోనే ఉద్యోగాలు దొరకాలన్న పట్టింపు-ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారానే ఉద్యోగాలకిపోవాలన్న గొడవలుఉండవు...ఇంక మీరు ఏమీ అనకండి_ఈ కార్తీకమాసంలో పద్మ పెళ్ళిఖాయమే" అంది.

"కొంపదీసి రవి పెళ్ళి కూడాఖాయంచేయలేదుకదా?" మోహన్ అడిగాడు _ పరిహాసంగా...

"రమణకు వరుసకు చెల్లెలు ఔతుందట - లలిత అమ్మాయి 12 పాసైందట. టైపు-షార్ట్‌హాండ్‌వచ్చుట...ఆరు నెలలబట్టి ఉద్యోగం గూడాచేస్తుందట. పిల్లకు వంటా_వార్పు ఇంటి పని బాగావచ్చుట..ఇతర లాంఛనాలతోపాటు పదివేల కట్నం గూడా ఇస్తారట..."

"వెరీ గుడ్‌మరి నీ అభిప్రాయం...సారీ-మీ అభిప్రాయం ఏమిటి?"

"మనకు కట్నంవద్దని - ఐతే ఆ డబ్బు అమ్మాయిపేర్న ఎఫ్.డి.లో వేయమన్నాను. ఇతర లాంఛనాలువద్దని-పెళ్ళిసింపుల్‌గా చేస్తే చాలని.ఐతే అవసరమైనప్పుడు అమ్మాయి ఉద్యోగంమానాల్సివుంటుందని అన్నాను.

"ఉద్యోగం ఎందుకు మానాలి?"

"మీకు తెలియదు ఊరుకోండి" అని అన్నపూర్ణ అనగానే "ఈ ఒక్కమాట అడిగి ఊరుకుంటాను...ప్లీజ్" అన్నాడు మోహన్.

"ఏమిటి?" అంది నవ్వుతూ అన్నపూర్ణ.

"ఈ పనులన్నీ ఎప్పుడుచేసావు నువ్వు?" అడిగాడు.

"పద్మ పెద్దమనిషై...తార గూడా ఎదగటం కనిపించగానే తొందరగా జాగ్రత్తపడ్డం మంచిదనిపించిందండి..." అంది. మోహన్ కాస్సేపు అలాగే నిశ్శబ్దంగావుండి - తర్వాత "భర్తకు-భార్య అర్ధాంగేకాదు అన్నా! ఆమె అతనికి సర్వస్వమై కూచుంటుంది...నువ్వే ఇట్లాటిపనులన్నీ చేసి పెడ్తూ ఉంటే నేనంటూ మిగుల్తానా?" అన్ని మళ్ళీ "ఇలా_రా దగ్గరకు" అనిపిల్చాడు. మనస్సంతా మమకారంతో నిండి పోయి మోహన్ కంఠం గూడా సరిగ్గా పలకలేకపోయింది. అందుకు ఎంతో మెల్లిగా పిల్చాడు. అన్నపూర్ణకు కళ్ళనిండా నీళ్ళొచ్చాయి. భర్తని చూస్తే ఎందుకో సిగ్గుగాగూడా అనిపించింది. ఈ లోగా అటు విజయ్‌రాగానే ఇద్దరూ సర్దుకున్నారు.

పెళ్ళిఐపోగానే పద్మ భర్త దగ్గరకు వెళ్ళిపోయింది. రవికి అతని మామగారు ఏదో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తే భార్యతో పాటు రవి కాంతీపూర్‌కి వెళ్ళాడు... అన్నపూర్ణని వదిలి వెళ్ళటానికి పద్మ_రవి ఇంతా, అంతా బాధపడ లేదు. "అమ్మానువ్వు నాకు రోజూ ఉత్తరం రాయాలి. నీ ఉత్తరం


Grams : 'SADRIWALA' Phone No. 75086

# MOHAN LAL SONS

PHARMACEUTICAL DISTRIBUTORS,
POST BOX NO. 113
11-24-86 Bhavanarayana Street
VIJAYAWADA-520 001

ACCREDITED WHOLESALER FOR:

M/s· Duphar-Interfran Limited, Bombay
,, Franco-Indian Pharmaceuticals Private Limited, Bombay
,, International Chemical & Biological Institute (P) Ltd,
,, Kemp & Company Limited, Bombay. Bangalore
,, Smith Kline & French (India) Limited, Bangalore
,, Chowgule & Company (Hind) Private Limited. Bombay
,, Ranbaxy Laboratories Limited, New Delhi
,, Thio-calcin Company, Madras
,, The Dollar Company, Madras (Hadensa & Lichensa)
,, The Ramaraju Surgical Cotton Mills Limited, Rajapalaiyam
,, Excel Pharmaceuticals Private Limited, Bombay
,, Rampen Private Limited, Bangalore
,, Ideal Pharmaceuticals, Bombay
,, Warren Pharmaceuticals Private Limited, Bombay
,, Lyka Labs, Bombay

SELLING AGENTS FOR:

,, Mohan Pharma Madras
,, Kairove products. Bombay

పని రోజు నేను అన్నం తినను." అనిఏడ్చింది పద్మ.


"నువ్వు నా వెంట వచ్చేయమ్మా! నిన్ను వదిలి నేనుండలేను నాకసలు రోజు గడవదు. నేనుండే చోట నువ్వు లేకపోతే నాకు నిదుర గూడా పట్టదు." రవి అన్నాడు... కళ్ళలోకి నీళ్ళువస్తే ఇంకోవైపు ముఖం తిప్పుతూ.

"నేను మీ వెంటవస్తాను గాని మరి మీ అన్నయ్య ఈ పిల్లల చదువు ఎట్లా?" అడిగింది రవిని. "అసలు మీరంతా రండి. అందరం ఒక్కచోటే వుందాము" అన్నాడు రవి.

"అలాగే. ఇప్పుడైతే వెళ్ళు. తర్వాత ఈ విషయ గురించి ఆలోచిద్దాం నువ్వు చిన్న పిల్లవాడివా బెంగపడానికిపద్మ వెళ్ళటంలేదూ" కొంచెం కోప్పడి, కొంచెం సర్దిచెప్పి రవిని పంపించింది. అన్నపూర్ణ.

"వాడి దగ్గరకు మనం ఎట్లా వెళ్ళగలం?" అని మోహన్ అడిగినప్పుడు "గాబరాపడిపోతుండా అలా [illegible]...కొన్ని రోజులైతే వాడే అలవాటు [illegible]. క్రమంగా బాధ్యతల్లో కూడా [illegible]. అప్పుడు ఇట్లాటివి ఏవీ ఉండవు" అంది. రవి పద్మ వెళ్ళిపోయాక [illegible] ఇబ్బంది అయ్యేది. తారతో విజయ్‌తో పనులు వెళ్ళదీసుకున్నా [illegible] ఆ ఇద్దరు లేనిలోటు బాగా కనిపించింది. బాధ కలుగుతోన్నప్పుడు మనస్సుని గట్టిచేసుకునేది. రవి పద్మ అత్తవారింట్లో [illegible] అన్నయ్య వాళ్ళు దూరంగా ఉండటం వల్ల ఎంత బాధ కలుగుతో [illegible] గుర్తుకు రాగానే ఎట్లా ఏడ్పుముంచుకు వస్తోంది రాసేవాళ్ళు తర్వాత వాళ్ళ ఇంట్లో వాళ్ళ మంచి చెడులు ఊరి మంచి, చెడు... ఇట్లా ఏవేవో రాసిక్రమంగా రాయడానికి విశేషాలు క్రొత్తవి ఏం లేవని రావాలని వుందని రాసేవాళ్ళు వచ్చి నాల్గు రోజులుండి తొందరగానే వెళ్ళిపోయేవాళ్ళు. బాధ్యతలు మీద పడ్డాక అన్నపూర్ణ దగ్గర ఎక్కువ రోజులు ఉండలేక పోయేవాళ్ళు.

అత్త వారింటినుంచి వచ్చేముందు 1.2 సార్లు పద్మ తారకు విజయ్‌కు మోహన్,అన్నపూర్ణకు ఏవేవో వస్తువులు, గుడ్డలు తీసుకొచ్చింది. రవి 5.6 సార్లు ఇంటిల్లిపాదికి ఎన్నో పట్టుకొచ్చి ఇచ్చాడు. "పిల్లలతో నువ్వుచెప్పు అమ్మా! ఇట్లా ఖర్చుచేస్తే ఏంబాగుంటుంది?" అన్నాడు మోహన్. "కొన్ని రోజులు తెచ్చి వాళ్ళే వూరుకుంటారు. కొత్త మురిపెం అలాగే వుంటుంది. పైగా వాళ్ళు సంతోషంగా, ప్రేమగా తెచ్చిన వాటిని వద్దనటం-




తేలేనప్పుడు కావాలని అడిగి వాళ్ళని బాధ పెట్టటం రెండూ బాగా అనిపించవండి నాకు" అంది అన్నపూర్ణ.

"నీ ఇష్టం" అని వూరుకున్నాడు మోహన్ "వాళ్ళు తెలివి తక్కువ వాళ్ళు కారు... అంతవరకు నాకు తెలుసు" అంది మళ్ళీ అన్నపూర్ణ.

"ఈ మధ్య నీ ఆరోగ్యం బాగుండటం లేదు డాక్టర్ దగ్గరకు ఓ సారి వెళ్ళాలి" అన్నాడు మోహన్. "మీరు కూడా ఎన్నడూ లేనిది అప్పుడప్పుడు దగ్గుతున్నారు. ఇద్దరం కలిసి వెళ్దాం" అంది అన్నపూర్ణ... తారని, విజయ్‌ను ఇంట్లో ఉంచి ఇద్దరూ డాక్టర్ దగ్గరికి వెళ్ళొచ్చారు. డాక్టర్ మందులేవో రాసిచ్చి, కొవ్వు పదార్థాలు తినకూడదని అన్నం బదులు రొట్టెలు వాడమని. ఉప్పు, కారం తగ్గించమని 'ఇంకా ఏవేవో ఇట్లాటివే చెప్పాడు. ఇంటికి వచ్చాక అన్నపూర్ణ "ఊం మనం కొన్ని పదార్థాలు తినగూడదని కొన్ని తగ్గించాల్సిన రోజులు వచ్చాయండి" అని నవ్వింది.

"నాకు ఉప్పు, కారం సరిగ్గా లేకపోతే నోట్లోకి ముద్ద వెళ్ళదు. ఆవకాయ లేకపోతే నాకసలు అన్నం సహించదు" అన్నాడు మోహన్. "మానేయమని ఎవరన్నారండి కొంచెం జాగ్రత్తగా. లేకపోతే మనకే ఇబ్బంది కదా. డబ్బు ఖర్చు శరీరం పాడు..." అని మళ్ళీ వెంటనే "ఐనా ఎందుకు? వచ్చేనెల నుంచి చూద్దాం లెండి" అంది. కాని తెల్లవారిన్నించే కూరల్లో ఉప్పు, నూనె తగ్గించింది. పళ్ళెంలో కొంచెం ఆవకాయ మాత్రం వేసింది. ఇంకో రోజు ఆవకాయది చిన్న జాడీ భర్త ముందు ఉంచి అతన్నే వడ్డించుకోమంది. వడ్డించుకో బోతున్నప్పుడు "అందులో ఏదో పడ్టట్టుగా వుందండి...చూడండి" అంది. "ఛీ-ఛీ ముందు జాడీ అవతల పెట్టిరా" మోహన్ అనగానే ఆతురతగా తీసి [illegible] జాడీని భద్రంగా దాచి వచ్చింది. 2,3 రోజులకు మళ్ళీ భర్త ఆవకాయ అడిగినప్పుడు కొంచెం వడ్డించింది. మొత్తం మీద ఏదో ఉపాయం చేసి భర్త చేత ఆరోగ్యం చేసే వస్తువులని తినిపించి అనారోగ్యపు ఉపాయం మానిపించేది.

ఓ రోజు... అన్నపూర్ణ గుడ్డలు ఉతుకుతోంది. తార విజయ్ కాలేజీలోకి వెళ్ళారు. మోహన్ బజారుకు ఎటోవెళ్ళాడు_రవివచ్చేడు రవి స్నానం, భోజనం కానిచ్చాక, వరండాలో కుర్చీమీద కూర్చుని అన్నపూర్ణతో మాటలు మొదలు పెట్టాడు. అన్నపూర్ణ తనని రవిని [illegible] గుడ్డలు ముందు వేసుకుని వాటికిసబ్బు [illegible] తో మాటల్లోపడ్డా ఉన్నట్టుండి [illegible] రవి చిన్నతనంలో అన్న మాటలు [illegible]యి. "నేను ఉద్యోగం చేసే [illegible] నలుగురు మనుషుల్ని పెడతానమ్మా" అన్నవి. తాను ఏ పని చేయబోయినా 'నువ్వు వద్దు నేను చేస్తాను' అని చేతిలో పని లాక్కు వచ్చేవాడు... లేదా సహాయం చేసేవాడు. కాని ఇట్లామాట్లాడు గమనించకుండా [illegible] కూర్చునేవాడు కాదు. నవ్వొచ్చింది. అన్నపూర్ణకు.

"ఎందుకమ్మా నవ్వుతున్నావ్...ల [illegible]

గర్భిణి అని నీకు ముందే తెలుసా ఏమిటి?" సిగ్గుపడూ అడిగాడు రవి. అన్నపూర్ణ సంతోషంగా ఏదో అనబోతోంది. అంతకన్నాముందే రవి."నాకవేవీ తెలియవు నీ దగ్గరే తీసుకొచ్చి వదిలి పెడ్తాను" అన్నాడుగారాబంగా... తప్పకుండా బాబు..." అంది అన్నపూర్ణ.

లలిత – తర్వాత పద్మ గూడా రెండేసి కాన్పులకు అన్నపూర్ణదగ్గరే వచ్చి పురుడు పోసుకున్నారు. తారా, విజయ్‌ల సహకారం వల్ల, ఈ పురుడులవల్ల కలిగిన శ్రమను – అనారోగ్యంలో గూడా ఓర్చుకోగలిగింది అన్నపూర్ణ. పద్మైనా, రవైనా – "అన్నయ్యకు, అమ్మకు ఇబ్బందికౌతుంది." అని డబ్బుని దారాళంగా ఖర్చుచేసేవాళ్ళు. చిన్నఎత్తుఖర్చుని అన్నపూర్ణకు తగలనిచ్చేవారుకాదు. కాని పురుళ్ళు అంటే మాటలా? అన్నపూర్ణకు శారీరకంగా ఎంతో శ్రమపడాల్సివచ్చేది.

మోహన్‌కు చికాకుగావుండి–"నీ గురించి వాళ్ళు యోచించరేం?" అనేవాడు. "ఫరవాలేదు! కొంచెం శ్రమ ఐతే ఏం! పిల్లలు చల్లగా – ఎవరిళ్ళకు వాళ్లు వెళ్ళారు – చాలు" అనేది అన్నపూర్ణ.

తల్లి 'ఏదైనా పనిచేయబోయినప్పుడు తారైనా – విజయైనా "నువ్వు కూర్చో అమ్మా! నేనున్నానుగా చేస్తాను. "అని అన్నప్పుడో –" మేము పెద్దయ్యాక – నీకు – ఈ సౌకర్యాలు కలిగిస్తాం" అని అన్నప్పుడో – అన్నపూర్ణకు రవి – పద్మ. గుర్తుకొచ్చేవాళ్ళు... ముఖ్యంగా తాను అయాసపడ్తో – గుడ్డలుతుకుతోన్నప్పుడు 'పనికి మనిషిలేదా?' అనైనా రవి అడగని విషయం స్ఫురణకి వచ్చి.తన పిల్లలతో"ఎందుకర్రా, అట్లామాటల్నిజారారు" అనేది నవ్వుతూనే...తారకు పెళ్లై అత్తారింటికి వెళ్ళిపోతోన్నప్పుడు విజయ్‌కి పెళ్లై భార్యని తీసుకుని ఉద్యోగరీత్యా బొంబే వెళ్ళిపోతోన్నప్పుడు అన్నపూర్ణ పెద్దగా బాధపడలేదు. రవిని, పద్మని గుర్తుకు తెచ్చుకుంది. కాని "అమ్మా నిన్ను. నాన్నని వదిలి వెళ్ళటం బాధగావుందే" అన్నప్పుడు మాత్రం హృదయం కరిగి ఆమె కళ్ళలోకి నీళ్ళుచిమ్మాయి. దుఃఖం పొంగింది. వాళ్ళు వెళ్ళిపోయాక మరీ ఒంటరితనం ఫీలయ్యేది. "ఇప్పటికన్నా మవ్వు రోస్టుగావున్నావు. సంతోషం. పిల్లల గురించి దిగులు మానుకో అమ్మా! ఆడపిల్ల అత్తారింటికి – మగ పిల్లవాడు–ఉద్యోగంకోసం వెళ్ళాల్సిందేకదా ... నిలవలేనివాళ్ళకోసం – యోచించటం, బాధపడడం – అనవసరం కాదా?" అనేవాడు మోహన్.

అన్నపూర్ణ "ఔను–" అని వూరుకునేది. 'నిజంగా తనకు భర్త–భర్తకు తాను. ఇద్దరూ ఉన్నంతవరకు–ఒకరికి ఒకరు...మిగతా వాళ్ళపైన ప్రేమలు–మమకారాలు – అదుపులో పెట్టుకోవటంకాదు – వీలైతే తగ్గించుకోగలగాలి.' అన్న నిర్ణయానికి అన్నపూర్ణవస్తోన్నప్పుడు – తార పురిటికివచ్చి వెళ్ళిపోయింది.

తర్వాత రవి తన కొడుకును, పద్మ తన కూతుర్ని తీసుకొచ్చి–" అమ్మా! ఈ పిల్లలు–నీ దగ్గర ఇక్కడేవుండి చదువుకుంటారు. మేము నెలకింత డబ్బు పంపుతాం. వీళ్ళను మేము చూడ్డం వీలుగావటంలేదు" అని పిల్లల ఖర్చు నిమిత్తం అన్నపూర్ణ చేతినిండా డబ్బు పెట్టి, పాదాలకు నమస్కరించి వెళ్ళిపోయారు. పద్మ కొడుకు, రవి కూతురు కూడా అన్నపూర్ణని 'అమ్మ' అనే పిలవటం మొదలు పెట్టారు. ఆ వయస్సులో–అన్నపూర్ణ పిల్లలకు స్నానాలుచేయించి, బడి సమయానికి తొందరపడ్తూ వంటచేసి–అన్నంపెట్టి వాళ్ళకు రోగాలు వచ్చినప్పుడు సేవచేస్తూవుంటం మోహ


గ్రామ్: 'JAITRACTO' Phone: 3417

శ్రీ రాధాకృష్ణ ఆటో ఏజన్సీస్

సుభాష్‌రోడ్డు, శ్రీరామనగర్, కాకినాడ-533 003

అత్యద్భుతంగా పనిచేసే
అధిక శక్తిగల నూతన



హర్ష
T-25A1

ప్రత్యేకమైన డిజైన్ లక్షణాలు సమకూర్చబడి, ట్రాక్టర్ టెక్నాలజీ పరిశోధనతో సుదీర్ఘమైన అనుభవాన్ని జోడించి, అన్ని ప్రయోజనాలకు, అనుగుణంగా తయారుచేయబడ్డ ఉత్తమ ట్రాక్టర్ రవాణా స్టేషనరీ పనులకు ఆదర్శమైనది కూడా—

డీలర్లు: తూర్పు గోదావరి, విశాఖపట్టణం, మరియు శ్రీకాకుళం జిల్లాలు

న్కు చాలా కష్టంగావుండేది. తమ పిల్లల కోసం — రవి, పద్మ' పిల్లలు ఎట్లావున్నారూ? వాళ్ళని ఈ రోగాలనించి - ఇట్లా కాపాడండి. మమ్మల్ని గుర్తుచేస్తున్నారా?" అని - తను పిల్లలకోసం — తమని పెంచిన వాళ్ళని శ్రమపెడ్తున్నామని బాధ పడ్తూగూడా రాసేవాళ్లు.

ఓ సారి అన్నపూర్ణకి సుస్తీచేసింది. అప్పుడు పద్మ దగ్గర్నించి ఓ ఉత్తరం - రవి దగ్గర్నించి ఎమ్.ఓ లువచ్చాయి. పద్మ తన ఉత్తరంలో-తన క్షేమసమాచారాలు చెప్పి వాళ్ళని అడిగి 'నా కూతురు క్రొత్తమాటలు ఏమైనా నేర్చుకుందా?" అని రాసింది. ఆ వుత్తరానికి అన్నపూర్ణయితే చాల పొందికగా, చక్కగా 'చాలా చక్కగా, అందంగా మాటాడ్తోందమ్మా, పద్మా నీ కూతురు.' అని పద్మ కూతురు మాటలు—తనకు అందంగా అనిపించి నవిరాసేది. రవి తన ఉత్తరంలో 'అమ్మా! మా వెధవ నిన్నేమైనా ఇబ్బందిపెట్టడం లేదు కదా? వాడు కోతలరాయుడు, నీతో ఏమేమి కోస్తూ ఉంటాడోగాని" అనిరాసాడు. అన్నపూర్ణయితే - ఈ ఉత్తరానికి "వాడు చిన్నతనంలోకోసినవి పెద్దయ్యాక నిజంకావచ్చు. అంత దూరం నించే వాడిని ఎందుకురా రవీ అట్లా తిడతావూ?" అని రాసేది.

కాని ఈ సారి ఆ రెండు ఉత్తరాలకు మోహన్ సమాధానంరాసాడు. పద్మ ఉత్తరానికి "పద్మా! నీ కూతురు స్కూలుకు వెళ్ళేముందు కొంచెం మారాం చేస్తుంది. మీఅమ్మ వయస్సు ఐపోయిందికదా. పనులుచేయడానికి ఇబ్బంది పడప్పుడల్లా - "నేను ఇంట్లోనేవుండి నీకు సహాయంగావుంటాను. బడికి వెళ్ళను. మా అమ్మదగ్గరకు కూడా వెళ్ళను అంటుంది. ఆ మాటలన్నీ మీ అమ్మ నమ్ముతుంది. నీకన్న నీకూతురు రెండు ఆకులు ఎక్కువ చదువుకుంటుంది." అని రాసాడు. రవి ఉత్తరానికేమో "నీ కొడుకు మీ అమ్మ దగ్గర 8 మంది పని మనుషుల్ని పనికి నియమిస్తాడట. దీన్ని నువ్వు కోతగా భావిస్తే — నాకు అభ్యంతరంలేదు. కాని నేను దీన్ని డబల్‌కోతగా మాత్రం భావిస్తాను." అని రాసి మిగతా క్షేమసమాచారాలు రాసాడు. రవి నుంచి-పద్మ నించి ఆ ఉత్తరాలకు సమాధానం - ం-లేదుకాని - కొన్ని రోజులుపోయాక తార నించి ఉత్తరంవచ్చింది "ఇంకో రెండుఏళ్ళు పోయాక మా పిల్లలని కూడా మీ దగ్గరే ఉంచుతానమ్మా! విజయ్ గూడా ఈ మాటే అంటూఉంటాడు..." అని రాసి నమస్కారాలు-క్షేమసమాచారాలు రాసింది. ఆ ఉత్తరం చూచి అన్నపూర్ణ-కొందరి జీవితాలు ఇట్లాగే సాగిపోతాయండి. ఇదేదో ఋణానుబంధం...అంతకుమించి అర్థం కనిపించదు. నేనె నాఓపికఉన్నంత కాలమేచేస్తాను మరీ చేతగానప్పుడు — వాళ్ళు పంపించరు-నేనూచేయను. మీరు అనవసరంగా బాధ పడకండి. మనకైనా-చిన్న పిల్లలు కాబట్టి ఇంతో అంతో ఆసరాగా వీళ్ళే ఉంటారుగాని-పెద్దవాళ్లైతే మన దగ్గర ఉండలేరుకదండీ—" అంది అన్నపూర్ణ.

"అదిగాదు అన్నూ! కొంచెంపెరగానే వీళ్ళు గూడా వెళ్ళిపోతారు. అందుకు నాకు బాధగావుంటుంది." అతి అమాయకంగాఉన్న భర్త మాటలకు—అన్నపూర్ణ మనస్సంతా అదోలానే అయిపోయింది...కొంచెం ఆగి-చిన్నగా నవ్వుతూ "ఈసారి అట్లా ఏంకాకపోవచ్చునండీ" అంది. "మనం వెళ్ళిపోతామేమో" అన్నమాటల్ని భర్త బాధపడ్తాడేమోనని మనస్సులోనే దాచుకుంటో.

మోహన్ "నీ ఇష్టం" అని వూరుకున్నాడు. అన్నపూర్ణ-రవి కొడుకుని డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్ళాలండి-నిన్నట్నించి చెవిలోపోటు అంటున్నాడు.ఐంతాకు పులిమిపోసాను. తక్కువ కాలేదు. పద్మ కూతురు దగ్గుతోంది తులసి రసం తేనె కలిపి తినిపించాను. ఐనా గుణం లేదు" అంది.

"రేపుదయం తీసుకవెళ్తాను. ఈ చీకట్లో నేను వెళ్ళలేను." అన్నాడు మోహన్.

తెల్లవారింది మళ్ళీ రాత్రైంది...మళ్ళీ తెల్లవారింది. మళ్ళీ రాత్రైంది...ఈ కథకి అంతులేదు. అన్నపూర్ణ ఉన్నంతవరకు...ఈ కథ ఇట్లాగే సాగిపోతూవుంటుంది. అంతే!




'పిచ్చిమారాజు'లో ఒక హాస్యసన్నివేశం